
# దారి

సదానంద్ శారద



హైదరాబాద్ పాత బస్తీలోని ఒక సాయం కళాశాలలో లెక్చరర్‌గా పనిచేస్తున్న రోజులవి. ఆ అమ్మాయి అప్పుడు నా విద్యార్థిని. పేరు వినతి.

పొద్దంతా పనిచేసి సాయంకాలం ఆ కళాశాలలో చదివే విద్యార్థుల్లో వినతి ఒక విద్యార్థిని. అందులో కొత్త విషయమేం లేదు. వినతికంటే కష్టపడి చదువుకున్న విద్యార్థుల్ని ఎందర్నో చూశాను. సరదాగా డిగ్రీ కోసం వచ్చే విద్యార్థుల్నీ గమనించాను. కానీ వినతి గురించి ప్రత్యేకంగా చెప్పవలసిన విషయం ఒకటుంది.

కో-ఎడ్యుకేషన్ వున్న కళాశాలలో అమ్మాయిల్ని అబ్బాయిలు, అబ్బాయిల్ని అమ్మాయిలు కొందరు 'ఆట పట్టించడం, కొందరు వెకిలి చేష్టలకు పూనుకోడం, లెక్చరర్లు చూసి చూడనట్టు వుండటం, ప్రిన్సిపాల్ తనకేమీ తెలియనట్టు నటించడం పరిపాటి!

వినతిపట్ల విద్యార్థుల వెకిలి చేష్టలు మరీ భరింపరానివిగా ఉండేవి. ఆ అమ్మాయిని ఏడ్పించే అధికారం తమకున్నట్టు ప్రవర్తించేవాళ్ళు-ఒక రోజు ఓ విద్యార్థి ఆ అమ్మాయి బుగ్గలు నిమరడానికి పూనుకున్నాడంటే పరిస్థితి ఎంత దారుణంగా వుందో అర్థం చేసుకోవచ్చు-నాకు ఒళ్ళు మండింది-ఎప్పటిలా, అందరిలా చూసి చూడనట్టు ఉండలేక పోయాను.

ఆ విద్యార్థిని పిలిచి చివాట్లు పెట్టాను.

"దాని గురించి మీకేం తెలుసు సార్?" అన్నాడు ఆ విద్యార్థి పొగరుగా.

"మర్యాదగా మాట్లాడ్డం నేర్చుకో. నీ సహపాఠిని అలా సంబోధించవచ్చా?" అని గద్దించాను.

"బయట అది చేసే పనులు మీకేం తెలుసు!"

"నీకు తెలిస్తే బయటనే మరచిపో-కాలేజీలో అందరూ సమానం. మీరు వొచ్చేది చదువుకోడానికి గాని ఎవరెవరి పర్సనల్ విషయాలో తవ్వడానికి క్కాదు. ఇంకోసారి ఆ అమ్మాయిపట్ల అసభ్యంగా ప్రవర్తించావంటే నీ మీద సీరియస్ చర్య తీసుకోవాల్సి వస్తుంది" అని హెచ్చరించాను.

అంత మాత్రానికే మా ప్రిన్సిపాల్ గారు చాలా నొచ్చుకున్నారు. "మన కెందుకు పోనీయండి–" అని సలహా ఇచ్చారు. అంతకంటే ఆయనేం చేయ లేడని తెలుసు. నన్ను సపోర్ట్ చేస్తా రని ఆశించలేదు కూడా–అందుకే నేనేం విచారించలేదు. మా కొలీగ్స్ కొందరు వెకిలి నవ్వులు నవ్వి ఏవేవో కామెంట్స్ చేశారు–గాంధీగారి రెండవ కోతి బొమ్మలా చెవులు మూసుకు న్నాను.

ఒక రోజు స్టాఫ్ రూంలో నేనొ క్కణ్ణే ఉన్నాను. ఇండియన్ ఎకనామిక్ ప్లానింగ్ మీద లెక్చర్‌కు ప్రిపేరవుతు న్నాను–మా కొలీగ్స్ ఇంకా ఎవరూ రాలేదు. ఆయా స్టాఫ్‌రూం వూడ్చి మంచినీళ్ళ కూజా దించిపోయింది.

"సార్..."

తలెత్తి చూశాను.

ఎదురుగా వినతి...!

కనుబొమలెత్తి ఏవిటన్నట్లు చూశాను.

దగ్గరగా వచ్చింది.

"సార్...నేను చదువు మానేద్దాం అనుకుంటున్నా" అన్నది నీళ్ళు నిండిన కళ్ళతో–

వినతి ఆ నిర్ణయానికి కారణం ఏమిటో నాకు తెలుసు.

"చూడమ్మా! వాళ్ళకు భయపడి చదువు మానేయటం మంచిపని కాదు. అది వారికి విజయం. వారిని ప్రోత్స హించినట్టు అవుతుంది కూడా. రేపు మరో అమ్మాయిని అల్లరికి గురిచే స్తారు. ఇలా అమ్మాయిలంతా ఆ మూకకు భయపడి చదువులు మానే యాల్సిందేనా?" అని అడిగాను.

"నాకు తోడబుట్టిన అన్నలు లేరు సార్. ఉంటే వాళ్ళిట్లా అల్లరి చేసే వాళ్ళేనా? నేనీ పరిస్థితిలో కూడా ఉండేదాన్ని కాదు. చెల్లాయిలు ఇద్దరు చిన్నవాళ్ళు. ఇంటికి పెద్దదాన్ని నేనే..."

కన్నీళ్ళను దిగమింగుకుంటూ అన్నది వినతి–

"అంత కష్టపడి చదువుకుంటున్నావు కదా–ఇంకో సంవత్సరమైతే డిగ్రీ పూర్త వుతుంది. ఏదైనా ఉద్యోగం వస్తే మీ కుటుంబానికి అండగా నిలబడగలవు. చదువు మానేయకు" అని ధైర్యం చెప్పాను.

"థాంక్స్ సర్" అని వెళ్ళిపోయింది వినతి.

డిగ్రీ పూర్తి చేసింది.

రెండేళ్ళయింది కాబోలు–

మళ్ళీ ఇవ్వాళ కనిపించింది.

కనిపించకున్నా బాగుండేది. కని పించరాని చోట కనిపించి మనసు కలచివేసింది. పదవీ విరమణ చేసి సంవత్సరం దాటింది–ఆరోగ్యం సరిగా లేక డాక్టర్ చెకప్ కోసం సిటీ వెళ్ళాను. తోడుగా మా బావమరిది వచ్చాడు. చూడాల్సిన డాక్టర్ అపాయింట్‌మెంట్ మరునాటికి దొరికింది. మళ్ళా వూరెళ్ళి రావడం ఖర్చు, కష్టమని ఆ రాత్రికి లాడ్జింగ్‌లో ఉన్నాం.

అక్కడ తచ్చాడుతూ కనిపించింది వినతి!

నా గుండె ఒక్కసారిగా కలుక్కు మన్నది. వినతి గురించి విద్యార్థులు చేసిన కామెంట్స్ గుర్తుకొచ్చాయి.

నన్ను చూసి కంగారుగా అక్కణ్ణుంచి వెళ్ళిపోయింది వినతి.


మరునాడు డాక్టర్ సలహా మేరకు వారి నర్సింగ్ హోంలోనే వారం




## దీపావళి పితృదినం

దీపావళి అమావాస్యనాడు దీపాలు వెలిగిస్తే పితృదేవతలు భూమికి దిగివచ్చి తమ సంతానాన్ని ఆశీర్వదించి వెడతా రట. అందుకే ఆ రోజును పితృదినంగా పాటిస్తారు.

కొన్ని ప్రాంతాలలో దీపావళిని 'కాళ రాత్రి'గా పిలుస్తుంటారు. ఆ రోజున క్షుద్రశక్తులు తిరుగాడతాయని భావించి క్షుద్రపూజలు నిర్వహిస్తుంటారు.



రోజులు వుండాల్సి వచ్చింది.

ఒకరోజు మధ్యాహ్నం నర్సింగ్ హోం స్పెషల్ రూంలో నేనొక్కణ్ణే వున్నాను. మా బావమరిది బయటికి వెళ్ళాడు. నా భార్య ఆ రోజు ఉదయమే ఊరికి వెళ్ళిపోయింది.

గోడకు ఒరిగి కూర్చొని పత్రిక తిర గేస్తున్నాను.

"గుడాఫ్టర్ నూన్ సర్..." అనే మాట విని తలెత్తి చూశాను.

వినతి!

ఆశ్చర్యపోయాను...!

తిరిగి నేను విష్ చేయలేదు.

కనీసం మర్యాద కోసమైనా చిరు నవ్వు నవ్వలేదు!

"మీ ఆరోగ్యం సరిగా లేదని తెలి సింది. ఇప్పుడెలా వుంది సార్?" అని అడిగింది.

నేను ఆ అమ్మాయి మొహం చూడటం లేదు. ఎటో చూస్తూ ముక్త సరిగా అన్నాను–

"ఫరవాలేదు–ఇప్పుడు కొంచెం మెరు గయింది"

"ఈ పళ్ళు తీసుకోండి సర్" అన్నది స్టూలుపై పెడుతూ–

"వొద్దు–దయచేసి వాటిని తీసు కెళ్ళు" అన్నాను.

నా చెవులకు నాకే గొంతు కఠినంగా వినిపించింది.

వినతి మనసు నొచ్చుకున్నట్లుంది.

వస్తున్న దుఃఖాన్ని ఆపుకుంటూ వెళ్ళి పోయింది.

కాని నా మనసులోంచి వెళ్ళిపోలేదు. నా గుండెను తప్పుతోంది వినతి.

ఆ అమ్మాయి మనసు కష్టపెట్టిన మాట నిజమే కాని...నా కూతురు లాంటి వినతి అడుసు తొక్కుతున్నదే అని విచారించాను.

ఏ మూలో నన్ను నేనే ద్వేషించు కుంటున్నా, నా చర్యను మాత్రం సమ ర్థించుకోడానికే ప్రయత్నం చేశాను.

విషయం అక్కడితో ఆగిపోలేదు...!

మరునాడు సాయంకాలం మళ్ళీ వచ్చింది వినతి!

చేతిలో సంచి, మాడర్న్ బ్రెడ్ పాకెట్ ఉన్నాయి.

"మళ్ళీ ఎందుకు తెచ్చావ్?" మొహం చిట్లించి అడిగాను. ఆ అమ్మాయి నా శిష్యురాలు అని ఊహిం చుకోలేక పోతున్నాను. ఆమె నీడను చూడాలంటేనే అసహ్యంగా వుంది.

"ఇవి... ఆ డబ్బుతో తెచ్చినవి కావు సార్..." దీనంగా మొహం పెట్టి అన్నది.

సంచి స్టూలు మీద పెడుతుంటే చూశాను. ఆ చేతులు బొబ్బలెక్కి ఉన్నాయి.

"పొద్దుట్నించి ఇప్పటి దాకా తట్ట మోశాను. రాళ్ళు మోశాను. ఆ కూలీతో కొన్న పండ్లు...బ్రెడ్.. .సర్... వీటిని తీసుకోరూ...?"

కన్నీళ్ళతో అభ్యర్థించింది. బొబ్బ లెక్కిన రెండు అరచేతులను జోడిం చింది.

నా కళ్ళు చెమరించాయి. హృదయం ద్రవించింది–వినతిని దాపున కూచోబె ట్టుకుని లాలనగా తల నిమురుతూ–

"బతుకు దెరువుకు ఇన్ని మార్గా లుండగా ఆ నీచమైన దారి నెందుకు తొక్కావు తల్లీ" అని అడిగాను.